తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

బుధవారం । మార్చి । 20 । 2024

జనరల్ న్యూస్



# కప్పట్రాళ్ళలో డెంగ్యూ కేసు నమోదు

**దేవనకొండ, మార్చి 19(పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలం కప్పట్రాళ్ళ గ్రామంలో 6 సం"బాలునికి డెంగ్యూ జ్వరం వచ్చినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో దోమల మందును పిచికారి చేయించి బాలుని ఇంటిపరిసరాలు శుభ్రం చేశారు. ఇంటి లోపల కూడా దోమల నివారణకు ముందును పిచికారి చేయడం జరిగింది. ప్రజలకు దోమల ద్వారా వ్యాపించు వ్యాధులు గూర్చి అవగాహన కల్పించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. ఇందులో సూపర్వైజర్ రంగస్వామి %మీూన్రూ, ూచీవీ%, పంచాయితీ సెక్రటరీ, ఆశా వర్కర్ లు పాల్గొనట్లు తెలియజేశారు.





# సార్వత్రిక ఎన్నికలకు దేవనకొండ మండలం సిద్ధం





- **రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్నకు తోడుగా ఉండాలని కోరారు**

**దేవరకొండ, మార్చి 19 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవనకొండ మండలంలోని పి.కోటకొండ, నెల్లిబండ, బండగట్ట గ్రామాలలో పర్యటించిన బుసినే విరుపాక్షి కి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. దేశ చరిత్రలోనే పేదల సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఒకే ఒక ముఖ్యమంత్రి మన జగనన్న అని ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి మాట్లాడారు. ఈరోజు ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం కోటకొండ నెల్లిబండ బండగట్ట. గ్రామాలలో విస్తృతంగా పర్యటించిన విరుపాక్షి మాట్లాడుతూ... పేద మహిళల సాధికారత లక్ష్యంగా జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని మీ అందరి ఆశీర్వాదాలు జగనన్నకు ఉండాలని కోరారు. నేను మీ ఇంట్లో మనిషిని ఆలూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు ఎవరు ఏ సహాయం అడిగినా వెంటనే వారికి సహాయం చేస్తూ మీ ఇంట్లో మనిషిలాగ అందుబాటులో ఉంటాను. అనునిత్యం మీ కుటుంబ సభ్యుడిలాగా మీతోనే ఉండే నన్ను ఆశీర్వదించాలన్నారు. ఎన్నికలు మరో 55రోజులలో సమీపిస్తుండడం నేడు కొత్త భిక్షగాల్లు వచ్చి ప్రతి గడపకు వెళ్లి లేని డ్రామాలాడుతూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు. వారితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరుకుంటున్నాను అన్నారు. మీ అందరికి అందుబాటులో ఉంటానని మీ అందరి ఆశీర్వాదాలు ఎల్లవేళలా జగనన్న పై నాపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉండాలని కోరారు. ముందుగా తమ గ్రామానికి వచ్చిన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి కి మండల వైఎస్సార్సీపీ నాయకులు, తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మరియు మండల నాయకులు, కార్యకర్తలు కన్వీనర్లు కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా.. ఆటో రివర్స్ పోటీలు



**ఓర్వకల్లు, మార్చి 19 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల పరిధిలోని ఎన్.కొంతలపాడు గ్రామంలో యాగంటీశ్వర స్వామి తిరుణాల మహోత్సవాల సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఆటో రివర్స్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. సిఐటియు జిల్లా నాయకులు శ్రీధర్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో లొద్దిపల్లె గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్లు విజేతలుగా నిలిచారు. ఆటో డ్రైవర్లు ఇమ్మానుయేలు ప్రథమ విజేతగా రూ.5016 కైవసం చేసుకోగా, సుధాకర్ రెండవ స్థానంలో రూ.3016, నవీన్ మూడవ స్థానంలో రూ.2016 నగదు బహుమతులను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు శ్రీధర్ మాట్లాడుతూ.. గ్రామంలో తిరుణాల సందర్భంగా యువతను ఉత్సాహపరిచేందుకు ప్రతి ఏటా సిఐటియు ఆధ్వర్యంలో ట్రాక్టర్ రివర్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల కుల మతాల కతీతంగా ప్రతి ఒక్కరిలో ఐకమత్యం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా గ్రామ సమస్యలపై యువత ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని అప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల నాయకులు గోరంట్ల, నారాయణ, స్వాములు, నాగశేషులు, మల్లి, మదార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్ చేసిన ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి

**పెబ్బేరు, మార్చి 19 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మండలం రాంపూర్ గ్రామ శివారులోని మంగళవారం పొలాల దగ్గర 8 మంది పేకాట ఆడుతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు అక్కడికి చేరుకొని 8 గురిని పట్టుకున్న పోలీసులు వారి దగ్గర నుండి రూ.9760/- నగదు, 6 బైకులు,7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై, తెలియజేశారు.





# బేటి బచావో బేటి పడావో నిర్వహించిన ఐసిడిఎస్ సూపర్వైజర్



**మిడ్తూరు (వీపనగండ్ల), మార్చి 19 పీపుల్స్ మోటివేషన్**

బేటి బచావో బేటి పడావో కార్యక్రమం మిడుతూరు మండలం వీపనగండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఏఎస్ సూపర్వైజర్ రేణుకా దేవి ఆధ్వర్యంలో మంగళవారం భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల చదువు దేశానికి వెలుగు అని ఆడపిల్లలను బ్రతకనిద్దాం చదవనిద్దామని బాలికల విద్యా ప్రాముఖ్యత గురించి ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీసు అధికారి రేవతి, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# టీడీపీ జెండా ఎగరవేస్తాం

- **మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి**
- **కొత్తపల్లి గ్రామంలో భారీగా చేరిన అభిమానులు**
- **ముస్లిం మైనార్టీ నాయకులు నబి రసూల్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు**



**డోన్, మార్చి 19 (పీపుల్స్ మోటివేషన్):-**

వచ్చే సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్ ఓటమి ఖాయమని వచ్చేది టిడిపి ఉమ్మడి కూటమి అన్ని మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి డోన్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ముస్లిం మైనార్టీ నాయకులు నబి రసూల్ ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ పార్టీల కార్యకర్తలు భారీగా కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి సమక్షంలో చేరారు. గ్రామంలోకి వచ్చిన కోట్ల ప్రకాశ్ రెడ్డి కి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. పార్టీ కండువా వేసి టిడిపిలో ప్రకాశ్ రెడ్డి సమక్షంలో చేరారు. కోట్ల ప్రకాష్ రెడ్డి అభిమానులతో కొత్తపల్లి గ్రామంలో పండు గా వాతావరణం నెలకొంది. కొత్తపల్లి గ్రామంలోని చిన్న, సుంకాచారి, సురేంద్ర ఆచారి, రాజశేఖర్ గౌడ్, గౌండ మద్దయ్య, బంగారు షాపు శ్రీను, సుధాకర్, బలిజ పెద్దయ్య, కురవరేణి హనుమంతు, బంగారు షాపు బద్రి ఆచారి, వడ్డే దస్తగిరి, హరిజన మనోహర్ హరిజన రాజు, హరిజన సురేంద్ర, హరిజన మహేంద్ర, జాకీర్ హుస్సేన్, జోహార్ హుస్సేన్, కాజ, మనిళ్ళ, గౌండ మాసూం వలి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎంపి సీట్లపై సిడబ్ల్యూసి చర్చ

**ఒకటి రెండు రోజుల్లో సీట్ల ప్రకటన**

**న్యూఢిల్లీ, మార్చి19(పీపుల్స్ మోటివేషన్):**

ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మంగళవారం నాడు సమావేశం అయింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, కేసీ వేణుగోపాల్, తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర సభ్యులు హాజరయ్యారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో కర్ణాటక, తెలంగాణ , గుజరాత్, మధ్యప్రదేశ్, చండీఘడ్, సిక్కిం , వెస్ట్ బెంగాల్, అండమాన్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల లోక్ సభ అభ్యర్థులపై కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ నుంచి టీపీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఇప్పటి వరకు రెండు జాబితాల్లో 82 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. తెలంగాణలో 17 లోక్ సభ స్థానాల్లో 4 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. 13 పార్లమెంట్ స్థానాలపై నేడు(మంగళవారం) సమావేశంలో చర్చించనున్నారు. సీఈసీ సమావేశంలో తెలంగాణలో దాదాపు 7 నుంచి 9 ఎంపీ స్థానాలపై ఏకాభిప్రాయం వచ్చే అవకాశం ఉంది. రెండ్రోజుల్లో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

